మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# సమస్యల పరిష్కారమేది.?

## డీసీసీ జిల్లా అధ్యక్షులు,అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట, డిసెంబర్ 14, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ నాణ్యమైన విద్యను కేజీ టూ పీజీ వరకు అందిస్తామని ప్రగల్భాలు పలికిన పాలకుల మాటలు నీటి మూటలుగానే మిగిలియాని డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ విమర్శించారు. బుధవారం బల్మూర్ మండలం కొండనాగుల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను విద్యా ర్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకుల ప్రసంగాలు ప్రజలను ఉత్తేజపర్చడం సంతోషపెట్టడానికి మాత్రమే పనికి వస్తున్నాయని, అమలులో ఎక్కడ నోచుకోవడం లేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

# నూతన శఖానికి నాంది బీఆర్ఎస్ పార్టీ..



కార్యాలయ ప్రారంభోత్సవ పూజ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 14, ప్రభాతవార్త:** దేశ ప్రజలు అభివృద్ధిలో మార్పు కోరుకుంటున్నారని, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంతో నూతన శఖానికి బీజం పడిందని నాగర్‌కర్నూల్ జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ గత ఎనిమిదేళ్ల పాలనలో తెలంగాణలో సుభిక్షమైన పాలన అందించి దేశంలోనే అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో సీఎం కేసీఆర్ నిలిపారన్నారు. కేంద్ర ప్రభుత్వం బీజేపీయేతర రాష్ట్రాలపై చేపడుతున్న నిరంకుశ పాలనకు నిరసించి పోయి దేశ ప్రజలకు అభివృద్ధిని అందించాలనే బృహత్తరమైన అకాంక్షతో తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా ఏర్పాటు చేసి బుధవారం ఢిల్లీలో భారత రాష్ట్ర సమితి జాతీయ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు, జిల్లా ఎమ్మెల్యేలు మర్రి జనార్ధన్‌రెడ్డి, గువ్వల బాలరాజు, జైపాల్‌యాదవ్, హర్షవర్ధన్‌రెడ్డి, ఎమ్మెల్సీలు కసిరెడ్డి నారాయణరెడ్డి, దామోదర్‌రెడ్డిలు, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎద్మ సత్యం, జెడ్పీటీసీలు పోతుగంటి భరత్‌ప్రసాద్, విజితారెడ్డిలు పాల్గొని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సీఎం కేసీఆర్ దేశంలో ఒక గుణాత్మక మార్పు కోసం జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్నారని, ఎలాగైతే తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విప్లవాత్మక పంథాను అనుసరించారో... అలాగే దేశహితం కోసం నూతన రాజకీయ ఒరవడిని కేసీఆర్ ప్రారంభిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న ప్రజా సంక్షేమ, ప్రగతి విధానాలు బీఆర్ఎస్ వేధికగా దేశం మొత్తానికి పరిచయమవుతాయన్నారు. దేశంలో రాబోయే గుణాత్మక మార్పుకు నేటి బీఆర్ఎస్ కార్యాలయ ప్రారంభం నాంది అని పేర్కొన్నారు.

# సాగునీటి రాకతో.. పచ్చబడ్డ పాలమూరు..!



- అన్నదాతకు అండగా నిలుస్తున్న చెక్ డ్యామ్‌లు..
- పంట పెట్టుబడి సాయంతో సంబురంగ సాగు..
- మంత్రి నిరంజన్ రెడ్డి కృషి తో నియోజకవర్గానికి పెద్దఎత్తున చెక్ డ్యామ్‌లు మంజూరు..
- నేడు 5చెక్ డ్యామ్‌లు ప్రారంభించి పలు చెరువులను పరిశీలించనున్న మంత్రి నిరంజన్ రెడ్డి.



ఎద్దమందడి మండలం జగత్పల్లి దగ్గర నిర్మించిన చెక్‌డ్యామ్

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 14 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ అనేక సంక్షేమ పథకాలు పెట్టడంతో పాటు సాగునీటి రంగంపై ప్రత్యేక శ్రద్ధతో చేపడుతున్న సాగు నీటి ప్రాజెక్టులు, చెక్ డ్యామ్‌ల నిర్మాణం మంచి ఫలితాలు ఇస్తున్నాయి. సాగుకు అటు కాల్వలు, ఇటు చెక్ డ్యామ్ లు రైతులకు అండగా నిలుస్తూ సాగు యోగ్యతను పెంచుతూ వస్తున్నాయి. గత పాలకులు రైతులను పట్టించుకోకుండా రైతాంగాన్ని ఆగం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఉద్యమనేత కేసీఆర్ ముఖ్యమంత్రి కావడంతో ప్రదానంగా సాగునీటి రంగం, వ్యవసాయ విస్తీర్ణంపై ప్రదానంగా దృష్టి సారించారు. దానికి తోడు రైతు బంధు పథకం ప్రవేశ పెట్టి సాగుకు చేయూతనివ్వడంతో సాగు సంబురంగా మారింది. అటు ఏ ఊరిలో చూసినా ధాన్యపు రాశులే దర్శనమిస్తున్నాయి. ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర రావడంతో రైతుల్లో ఆర్థిక భరోసా నెలకొంది. ప్రతి ఏడాది కి ఏడాది ఆర్థిక భరోసా లభించి అన్నదాతలు సంబురాలు చేసుకుంటున్నారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రత్యేక కృషితో వనపర్తి నియోజకవర్గంలో పలు మండలాల్లో పెద్దఎత్తున చెక్ డ్యామ్ లను మంజూరు చేయడంతో చెక్ డ్యామ్ ల పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి అవుతున్నాయి. అధికారులు, కాంట్రాక్టర్ల ప్రత్యేక కృషి తో చెక్ డ్యామ్‌లు సత్ఫలితాలు ఇస్తున్నాయి. ఇలా నిర్మించగాన్నే వెంటనే చెక్ డ్యామ్ లల్లోకి పెద్దఎత్తున నీరు రావడంతో చెక్ డ్యామ్ చుట్టూ ఉన్న పొలాల రైతులకు సాగునీరు ఎంతగానో ఉపయోగపడుతుంది. గురువారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పెద్దమందడి, వనపర్తి, జల్లాఘణపురం మండలాల్లో నిర్మించిన పలు చెక్ డ్యామ్ లను మంత్రి ప్రారంభించనున్నారు. అలాగే జల్లాఘణపురం మండలం వీరాంజనేయ లిఫ్టు, గణప సముద్రం రెన్నోవేషన్ పనుల పరిశీలన, పనులను మంత్రి ప్రారంభించనున్నారు. అలాగే చిట్యాల పడమటి తాండ చెక్ డ్యామ్ ను సంర్శించి బుద్దారం పెద్ద చెరువు ను కూడా ఆయన సందర్శించనున్నారు. చిమనగుంటపల్లి, కర్ణె తాండ, సల్కలాపూర్, అప్పరెడ్డిపల్లి, వెంకటంపల్లి, చిలకటోనిపల్లి, వెల్టూరు దగ్గర నిర్మించిన చెక్‌డ్యామ్ లను మంత్రి ప్రారంభించనున్నారు.

### రైతులకు ఈ చెక్ డ్యామ్‌లు ఎంతగానో ఉపయోగపడుతాయి..

**వనపర్తి నియోజకవర్గానికి మంజూరైన పలు చెక్‌డ్యామ్‌లను ప్రారంభించి సకాలంలో నిర్మాణాలను నాణ్యవంతంగా పూర్తి చేయడం జరిగిందని ఈ చెక్ డ్యాం ల వల్ల రైతులకు సాగునీరు అందడంతో పాటు చెక్ డ్యామ్ ల సమీపంలోని బోరు బావుల్లో నీటి శాతం పెరిగి సాగు విస్తీర్ణం మరింత పెరిగే అవకాశం ఉందని సాటునీటి రైతులు సద్వినియోగం చేసుకోవాలని వనపర్తి ఇరిగేషన్ ఈఈ మధుసూధన్ రావు తెలిపారు.**



ఐబీ ఈఈ మధూసూధన్ రావు

## వ్యవసాయ అద్దె పనిముట్ల కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలి



**మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు**

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు14 ప్రభాతవార్త:** వ్యవసాయ అద్దె పనిముట్ల కేంద్రాల (సిహెచ్‌సి)ను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు అన్నారు. బుధవారం నూతన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని గ్రామీణాభివృద్ధి శాఖ డిపిఎంలు, ఎపిఎంలు, మేనేజర్లు, అకౌంటెంట్లకు వ్యవసాయ అద్దె పనిముట్ల కేంద్రాల నిర్వహణపై ఏర్పాటు చేసిన ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వ్యవసాయ అద్దె పనిముట్ల కేంద్రాల సామర్థ్యం పెంపుదల, పుస్తకాల నిర్వహణపై గ్రామ, మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి, వ్యవసాయ అద్దె పనిముట్ల కేంద్రాలు సమర్థ వంతంగా నడిచేలాగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని హన్వాడ, నవాబ్‌పేట,సిసికుంట, గండీడ్ తదితర మండలాలలో సిహెచ్‌సి కేంద్రాలు నిర్వహిస్తుండగా వాటి పనితీరును గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సిహెచ్‌సిలు ఉన్న ఈ 5 మండలాల్లో 5 దళితబంధు యూనిట్లకు అనుసంధానం చేయాలని కలెక్టర్ -మిగతా2లో..

## పౌరసరఫరాల దుకాణంలో పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి..



**వనపర్తి జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**వనపర్తి రూరల్,డిసెంబర్ 14 ప్రభాతవార్త:** వనపర్తి మండలంలోని పెద్దగూడెం గ్రామ పంచాయితీ పరిధిలోని రేషన్ దుకాణాలను, నర్సరీని, వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలను జిల్లా కలెక్టర్ తనీఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లబ్దిదారులకు అందించాల్సిన వస్తువులను, బియ్యాన్ని సకాలంలో అందించాలని ఆమె ఆదేశించారు. పంపిణీలో ఎలాంటి పొరపాట్లు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రేషన్ దుకాణాలలో బియ్యాన్ని ఆమె పరిశీలించారు. లబ్దిదారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెద్దగూడెం నర్సరీలోని మొక్కలను ఆమె పరిశీలించారు. లక్ష్యానికి అనుగుణంగా నర్సరీలలో మొక్కలు పెంచాలని ఆమె సూచించారు. అనంతరం వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాల పున:నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. పనులలో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారుకు ఆమె ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట డీఎస్ఓ సుదర్శన్, ఎంఆర్ఓ రాజేందర్ గౌడ్, అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రెండో విడత కంటి వెలుగుకు సర్వం సిద్ధం చేసుకోవాలి



**నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**మహబూబ్‌గర్ బ్యూరో (నారాయణపేట),డిసెంబరు 14 ప్రభాతవార్త :** జనవరి 18 నుండి ప్రారంభం కానున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమానికి సర్వం సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయశ్రీహర్ష ఆదేశించారు. బుధవారం కలెక్టర్ తన చాంబర్‌లో కంటి వెలుగు సన్నద్ధతపై వైద్యారోగ్యశాఖ,పంచాయతీరాజ్, మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో వంద రోజుల పాటు నిర్వహించనున్న కంటి వెలుగు కార్యక్రమానికి 24 బృందాలను సిద్ధం చేయడం జరిగిందని, వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు సిద్ధం చేసుకోవాలని వైద్యాధికారిని ఆదేశించారు. వంద రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమం ఏ రోజు ఎక్కడ ఏ బృందం కంటి వెలుగు పరీక్షలు నిర్వహించాలో పూర్తిస్థాయి సూక్ష్మప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మియాంక్ మిత్తల్, జిల్లా వైద్యారోగ్య అధికారి డా. రాంమనోహర్, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని వదిలి వెళ్లను..!

- కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా.. మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకట్రాంరెడ్డి
- ఆదేశాలను శిరసా వహించా.. కాంగ్రెస్ పార్టీ పోరాటంతోనే తుమ్మిళ్ల పథకం మంజూరు
- కాంగ్రెస్ కార్యకర్తలకు భరోసా కల్పించిన మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్

**ఇటిక్యాల,డిసెంబరు 14 ప్రభాతవార్త :** కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని ఎప్పటికి వదిలి వెళ్లనని దశాబ్దాలుగా నేను కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్నానని అలంపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కుటుంబ సభ్యులకు తాను ఎప్పటికి అండగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన పోరాటం వల్లే తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం కెసిఆర్ ప్రభుత్వం మంజూరు చేసిందని ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కు మార్ కార్యకర్తలకు వివరించారు. మంగళవారం శాంతి నగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఏఐసిసి కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ మాట్లాడుతూ నాలుగు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ నేపథ్యమున్న కుటుంబం అలంపూర్ మాజీ ఎమ్మెల్యే చల్లా వెంక్‌రాం రెడ్డి ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కెసిఆర్ సమక్షంలో భారత్ రాష్ట్ర సమితి పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్‌కు చల్లా వెంకట్రాంరెడ్డి అండగా ఉండి 2014లో అలంపూర్ నియోజకవర్గంలో చల్లా ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా సంపత్‌కుమార్ గెలుపొందారు. చల్లా వెంకట్రాంరెడ్డి ఇటీవల బిఆర్ఎస్ పార్టీలో ముఖ్యమంత్రి కెసిఆర్ సమక్షంలో చేరడంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అలంపూర్ నియోజకవర్గంలో డైలమాలో ఉండగా ఈ సందర్భంగానే కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని విడిచి వెళ్లనని వచ్చే ఎన్నికల్లో అలంపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా మరోసారి రెపరెపలాడబోతుందని కార్యకర్తలు ఎవరు అధైర్యపడవద్దని భరోసా కల్పించారు. 2009వ సంవత్సరంలో అలంపూర్ పునర్విభజనలో భాగంగా ఎస్సీ రిజర్వేషన్ కావడంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మొదట నాకు టిక్కెట్ ఇచ్చిందని కానీ కొన్ని అనివార్య కారణాల వల్ల ఏ పార్టీకి రాజకీయ సంబంధంలేని డాక్టర్‌గా పనిచేసిన అబ్రహాంకు మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకట్రామిరెడ్డి టిక్కెట్ ఇప్పించి ఎమ్మెల్యేగా గెలిపించడం జరిగిందన్నారు. నాకు టిక్కెట్ వచ్చి పోయిన తాను మౌనంగా ఉండి పోయానని ఎవరిపై నిందలు వేయలేదన్నారు. కానీ ఎమ్మెల్యేగా గెలిచిన - మిగతా2లో..

# ఓటరు దరఖాస్తుల డిజిటలైజేషన్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలి

## -వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్











వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్‌లు యాస్మిన్‌భాష, వల్లూరు క్రాంతి,ఉదయ్‌కుమార్, అధికారులు

**మహబూబ్‌నగర్ బ్యూరో (గద్వాల),నాగర్‌కర్నూల్ ప్రతినిధి , వనపర్తి ప్రతినిధిడిసెంబరు 14 ప్రభాతవార్త :** ఓటరు దరఖాస్తుల డిజిటలైజేషన్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ తెలిపారు. బుధవారం హైదరాబాద్ నుండి ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి టి. రవికిరణ్‌తో కలిసి జిల్లా కలెక్టర్‌లతో ఓటరు నమోదు, సవర ణలకు సంబంధించిన ఫారం 6,7,8 ఆన్‌లైన్ డేటా ఎంట్రీ, ఓటర్ జాబితా రూపకల్పనపై విడియో సమావేశం ద్వారా సమీక్షించారు. జిల్లా కలెక్టర్ సమావేశహాలు నుండి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఈ విడియో సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వచ్చిన దరఖాస్తులను డిజిటలైజేషన్ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్లను ఆదేశించారు.ప్రతి జిల్లాలో నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితా సవరణ కొరకు వచ్చిన దరఖాస్తులను డిసెంబర్ 26లోపు పరిశీలించి డిస్పోజ్ చేయాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటుహక్కు కల్పించాలని ఆయన సూచించారు. ఉపాధి దృష్ట్యా కొంతమంది పట్టణాల్లో జీవిస్తున్నప్పటికి గ్రామాల్లో వారి ఓటుహక్కు ఉంటుందని, రెండు ప్రాంతాలలో ఓటరుగా నమోదు చేసుకున్న వివరాలు పరిశీలించి, అధికారులతో క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి ఈఆర్ఓలు చర్య తీసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో వచ్చే సంవత్సరం సార్వత్రిక ఎన్నికలు ఉన్నాయని, అధిక సంఖ్యలో ఓటరు నమోదు ప్రక్రియ జరిగే అవకాశం ఉందని, ప్రస్తుతం పకడ్బందీగా ఓటరు జాబితా సిద్ధం చేస్తే, ఎన్నికల సమయంలో ప్రక్రియ సజావుగా జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లాలో ఉన్న జనాభాకు ఓటర్ల నిష్పత్తి, ఓటర్లలో జెండర్ నిష్పత్తి ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఉండే విధంగా కృషి చేయాలని సూచించారు. ఓటరు నమోదు సమయంలో ట్రాన్స్‌జెండర్లు, సెక్స్‌వర్కర్లు వివిధ ప్రత్యేక వర్గాలతో సమావేశాలు నిర్వహించామని, వారందరి పేర్లు ఓటరు జాబితాలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన ఓటర్లు, జిల్లాలో ఉండే దివ్యాంగులందరికి ఓటు హక్కు కల్పించి, పోలింగ్ కేంద్రాల వారిగా మ్యాపింగ్ చేయాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 100 సంవత్సరాలు నిండిన ఓటర్ల సంఖ్య 6149 ఉందని, క్షేత్థాయిలో సదరు వివరాలను మరోసారి ధృవీకరించాలని ఆయన సూచించారు. ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టర్‌లను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ జిల్లాలో సకాలంలో దరఖాస్తుల స్క్రుటినీ పూర్తి చేస్తామని తెలిపారు. జిల్లాలో సదరం దరఖాస్తుల ద్వారా దివ్యాంగ ఓటర్లను గుర్తించామని, పోలింగ్ కేంద్రాల వారిగా మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. ఈ విడియో సమావేశంలో అదనపు కలెక్టర్ (ఎల్‌బి) అపూర్వ చౌహాన్, ఆర్డీఓ రాములు, సూపరింటెండెంట్ మదన్‌మోహన్, ధరణి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మూడు రోజుల్లోగా ప్రక్రియ పూర్తి చేస్తామని ఆమె వివరించారు. పోలింగ్ కేంద్రాల వారిగా వెరిఫికేషన్ పూర్తి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. అనంతరం జిల్లా అధికారులతో ఆమె మాట్లాడుతూ ఫామ్ 6,7,8 దరఖాస్తుల వివరాలను పరిశీలించి, తుది జాబితా వేగవంతం చేయాలని ఆమె ఆదేశించారు. జిల్లాలో ఉన్న ట్రాన్స్‌జెండర్లు, సదరం పెన్షన్ దారుల వివరాలు తీసుకుని, పూర్తిస్థాయిలో పరిశీలించాలని, 18 సంవత్సరాలు పూర్తయిన వారందరిని ఓటరుగా నమోదు చేయాలని ఆమె సూచించారు. జిల్లాలో భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఒకే ఫొటో కలిగిన ఓటర్లను గుర్తించి జాబితా నుండి తొలగించాలని, సవరణల అనంతరం పక్కాగా -మిగతా2లో..

## నర్సరీలో మట్టి నింపే కార్యక్రమం వేగవంతం చేయాలి:ఎంపిడిఓ లక్ష్మణ్‌రావు

**ఉప్పునుంతల,డిసెంబరు 14 ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న నర్సరీలో మొక్కల పెంపకం కోసం ప్లాస్టిక్ కవర్ లో మట్టి నింపే కార్యక్రమం వేగవంతం గా నిర్వహించాలని ఎంపిడిఓ లక్ష్మణ్‌రావు సూచించారు. బుధవారం ఎంపిపి సమావేశ హాలులో పంచాయతీ కార్యదర్శులకు, ఈజీఎస్ సిబ్బందికి సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఎండిఓ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, పల్లె ప్రకృతివనం, ప్రతి గ్రామ పంచాయతీలలో ఏడు రకాల రికార్డుల పరిశీలన చేపట్టిన పనుల బోర్డుల ఏర్పాటు, వాటి నిర్వహణ పనుల రికార్డులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎండిఓ లక్ష్మణ్‌రావుతో పాటు మండల పంచాయతీ అధికారి నారాయణ, ఈజీఎస్ ఎపిఓ సుదర్శన్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## 17వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తా..

**కల్వకుర్తి, డిసెంబర్ 14, ప్రభాతవార్త:**కల్వకుర్తి మున్సిపాలిటిలోని 17వ వార్డు అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానని కౌన్సిలర్ ఏజాస్ పేర్కొన్నారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని 17వ వార్డులో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను స్థానిక కాలనీ వాసులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన నాణ్యతగా చేపట్టి వినియోగంలోకి తీసుకొస్తామన్నారు.కాలనీల్లో చేపడుతున్న అభివృద్ధి పనులకు కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పనులు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు సాబేర్, మహమూద్, మన్సూర్, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.



## ఉప్పునుంతలలో సీఎం దిష్టిబొమ్మ దగ్ధం

**ఉప్పునుంతల,డిసెంబరు 14 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతల పోచమ్మ చౌరస్తాలో బుధవారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్టానంతరెడ్డి ఆధ్వర్యంలో సీఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కాంగ్రెస్‌పార్టీ స్ట్రాటజీ వార్ రూమ్‌పై దాడికి పాల్పడి కార్యాలయంలో ఉన్న డాటాను తెలంగాణ పోలీసులు సిబ్బందిని బంధించి డాటాను ధ్వంసం చేయడం హేయమైన చర్యని అక్రమాలపై, అవినీతిపై ప్రశ్నిస్తున్నందుకే ఇటువంటి దాడులకు పూనుకుంటున్నారని అన్నారు. ఎలాంటి దాడులకైనా భయపడేది లేదని అన్నారు. ఈ ఆందోళనలో గ్రామ సర్పంచ్ సరితానంతరెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వెల్టూరు రేణయ్య, ప్రధాన కార్యదర్శి పవన్, సింగిల్ విండో డైరెక్టర్ ఆలూరు శ్రీనివాసులు, తాలూకా నాయకులు ఎండి ఖాదర్, గోవింద్‌సింగ్, మండల యువజన కాంగ్రెస్ ఇంఛార్జి శేఖర్‌గౌడ్, సీనియర్ నాయకులు యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యార్థులకు పంటల సాగుపై క్షేత్రస్థాయిలో అవగాహన

**ఉప్పునుంతల,డిసెంబరు 14 ప్రభాతవార్త :**మండల కేంద్రమైన ఉప్పునుంతల ప్రాథమిక బాలుర పాఠశాలకు చెందిన విద్యార్థులకు బుధవారం పంటల సాగుపై క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. వరిపంట సాగు వాటి విధానం, నారు కోయడం, కలుపు తీయడం, వరినాట్లు వేయడం, కోత దశలో చేయాల్సిన విధానాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈత చెట్ల నుంచి కల్లు, వాటిని తాగితే వచ్చే నష్టాలపై విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ విధంగా విద్యార్థులను క్షేత్రస్థాయిలో అవగాహనతో పాటు ప్రత్యక్ష అనుభవం, వాటివల్ల విద్యార్థులకు వచ్చే ఆనందంతో ప్రకృతిలోని విషయాలను ఆసక్తిగా, సులభంగా వారికి అర్థమవుతాయని పాఠశాల హెచ్‌ఎం లక్ష్మినారాయణ, ఉపాధ్యాయులు వెంకటేష్, బాలమణిలు అన్నారు.



## ఫారెస్ట్ భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలి...

**సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 14, ప్రభాతవార్త:** జిల్లాలో ఫారెస్ట్ భూములకు పట్టాలు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, వెంటనే రైతులకు పట్టాలు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు డిమాండ్ చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో బుధవారం జిల్లా కార్యదర్శి వర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు మాట్లాడుతూ జిల్లాలో వేల ఎకరాల భూములు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేదలు సంవత్సరాల తరబడి సాగు చేసుకుంటున్నారని, ప్రభుత్వం సర్వే నిర్వహించి పట్టాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడంలో కుట్ర దాగి ఉందన్నారు. వచ్చిన ధరఖాస్తులన్ని పరిశీలించకుండా తూతూ మంత్రంగా కొంతమందికి మాత్రమే పట్టాలు ఇచ్చి ఎక్కువ ధరఖాస్తులను తిరస్కరించినట్లు చెబుతున్నారని, అసలు వాస్తవాలు జిల్లా అధికార యంత్రాంగం వెంటనే ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. రైతులకు పట్టాలు ఇవ్వకపోతే రైతులందరిని సమీకరించి ప్రభుత్వంపై పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు, కే.గీత, దేశనాయక్, చింత ఆంజనేయులు, బి.ఆంజనేయులు తదితరులు ఉన్నారు.



## మన ఊరు-మన చరిత్రపై అవగాహన సదస్సు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 14, ప్రభాతవార్త:** శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాలెంలో మన ఊరు – మన చరిత్ర ప్రాజెక్టు గురి ంచి అవగాహన కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రాజెక్టు కోఆర్డినే టర్ డాక్టర్ పెబ్బేటి మల్లిఖార్జున్ హజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మల్లిఖార్జున్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం తన చరిత్రను, సంస్కృతిని, సాహిత్యాన్ని నిర్మించుకుం టున్న సందర్భంలో తెలంగాణ సాహిత్య అకాడమీ, ఉన్నత విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణలోని 12769 గ్రామాల చరిత్రను వెలికి తీయడానికి ప్రతిష్టాత్మకంగా మన ఊరు మన చరిత్ర అనే ప్రాజెక్టును ప్రారంభించామన్నారు. ఇందులో డిగ్రీ విద్యార్థులతో పాటు కవులు, కళాకారులు, మేధావులు పాల్గొనాలని తెలిపారు. ఈ సమావేశంలో కళాశాల అధ్యాపకులు కృష్ణయ్య, నాగరాజు, నాగలింగం, శివ, రాధాకుమ్మరి, సుష్మ, స్వప్న, రవికుమార్, రమేష్ తదితరులు ఉన్నారు.




## చికిత్స పొందుతూ బాలుడు మృతి

**మల్దకల్,డిసెంబరు 14 ప్రభాతవార్త :** మల్దకల్ మండలం ఉలిగేపల్లి గ్రామానికి చెందిన కుమార్ (13)ను గత పదిరోజుల క్రితం గ్రామంలో తిరుగుతున్న వీధి కుక్కకాటు వేయడంతో తీవ్రంగా గాయపడిన ఆ బాలుడిని గద్వాల ఆసుపత్రిలో చేర్పించి వైద్యం అందిస్తున్నారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో వీధి కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతున్నాయి. పంచాయతీ సెక్రెటరీ వెంటనే మండలస్థాయి అధికారులకు సమాచారం ఇచ్చి వీధి కుక్కలను తరిమివేయాలని, ఇలాంటి సంఘ టనలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.



# కాంగ్రెస్ వార్ రూమ్‌పై దాడికి నిరసనగా ఆందోళన

**కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం**
**చేసిన నిరసన తెలిపిన కాంగ్రెస్ నాయకులు**
**కాంగ్రెస్ వార్ రూమ్‌పై దాడి కెసిఆర్**
**ప్రభుత్వం ఓటమికి సూచన**
**ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే**
**ఉలిక్కిపడుతున్న ప్రగతి భవన్ : జితేందర్‌రెడ్డి**

గండీడ్, డిసెంబరు 14 ప్రభాతవార్త : కెసిఆర్ ప్రభుత్వం గత అర్ధరాత్రి కాంగ్రెస్ పార్టీ వ్యూహకర్త సునిల్ కనుగోలు కార్యాలయంపై పోలీసులు దాడిచేసి సభ్యులను అరెస్టు చేసి రికార్డులను సీజ్ చేయడం దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నాం. టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు మండల నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు గండీడ్‌కు చేరుకుని కెసిఆర్ ప్రభుత్వ తీరును ఎండగడుతూ నిరసన తెలిపారు. అనంతరం కెసిఆర్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జితేందర్‌రెడ్డి, ఆశన్న, వెంకట్‌యాదవ్‌లు మాట్లాడుతూ కెసిఆర్ అవినీతి అక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం తప్పా అని ప్రశ్నించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా అవినీతిమయంగా మారిందని వారి కుటుంబం జైలుకు వెళ్లడం ఖాయమని ఇది తెలిసి భ్రమలో ఉన్న కెసిఆర్, కెటిఆర్ కాంగ్రెస్ పార్టీని అస్థిరపరిచేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. కెసిఆర్ ప్రభుత్వ దాడులకు బెదిరేది లేదని ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి బలమైన మద్దతు ఉందని ప్రజా వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి తీసుకెళ్తుందని, దానికి ఆపే శక్తి ఎవరికి లేదని ఆరోపించారు. ఇలాంటి దాడులకు, కేసులకు కాంగ్రెస్ పార్టీ భయపడేదిలేదని, కెసిఆర్ ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్న గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహారావు, జిల్లా పంచాయతీ అభియాన్ కన్వీనర్ జితేందర్‌రెడ్డి, మండల లీగల్ సెల్ అధ్యక్షులు పుల్లారెడ్డి, ఎంపిటిసి సభ్యులు బాలయ్య, ఎస్సీ ఎల్ అధ్యక్షులు ముసిరిప్ప ఆశన్న, పులిందర్‌రెడ్డి, రాములుగౌడ్, జనార్ధన్‌రెడ్డి, చెన్నారం దస్తయ్య, దామోదర్‌రెడ్డి, అబ్దుల్లా, శరణప్ప, గువ్వల వెంకటయ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


సీఎం కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

### ఆయిల్‌పాం మొక్కలు పెంచండి

# ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచుకోండి

## జిల్లా ఉద్యానవన శాఖాధికారి చంద్రశేఖర్‌రావు

**ఉప్పునుంతల,డిసెంబరు 14 ప్రభాతవార్త :** నీటి వసతి కలిగిన, ఆసక్తి ఉన్నప్రతి రైతు తమకున్న పొలాలలో ఆయిల్ పాం తోటలు పెంచుకుని తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి పొంది ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచుకోవాలని జిల్లా ఉద్యానవన శాఖాధికారి చంద్రశేఖర్‌రావు రైతులకు సూచించారు. బుధవారం ఉప్పునుంతల రైతు వేదికలో ఆయిల్ పాం మొక్కల పెంపకంపై రైతులకు అవగాహనకల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు మన ప్రాంతంలో 111 ఎకరాలలో ఆయిల్ పాం మొక్కలు సాగు చేస్తున్నారని ప్రభుత్వం అందించే ప్రోత్సాహకంతో సబ్సిడి మొక్కలు, బిందు సేద్యం పరికరాలను రైతులకు అందజేయడం జరుగుతుందని ఆయన సూచించారు. ఒక్క మొక్క విలువ రూ.193లకుగాను రైతు ఒక్క మొక్కకు రూ.80మాత్రమే చెల్లించి సాగు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ పెంపకం మూడు సంవత్సరాల పాటు రైతు కష్టపడి సాగు చేసుకుంటే నాలుగో సంవత్సరంలో 5టన్నుల వరకు ఆయిల్ పాం గెలలు వస్తాయని దీంతో ఎకరాకు 70 నుండి లక్ష వరకు ఆదాయం వస్తుందని ఆయన వివరించారు. ఇప్పటివరకు ఇతర దేశాల నుండి ఆయిల్‌పాం దిగుబడి పొందేవారమని ప్రస్తుతం మన దేశంలోనే ఆయిల్‌పాం మొక్కలు పెంచుకుని ఆర్థిక పరిస్థితి మెరుగుపరచుకునే పరిస్థితి నెలకొందని ఆయన అన్నారు. ఈ సదస్సులో జిల్లా ఉద్యానవనశాఖ అధికారి చంద్రశేఖర్‌రావు, మండల వ్యవసాయాధికారిణి సునిత, గ్రామ సర్పంచ్ సరితానంత రెడ్డి, రైతు సమన్వయ కమిటి అధ్యక్షుడు అచ్చంపేట పాలశీతలీకరణ ఛైర్మన్ కట్ట గోపాల్‌రెడ్డి, విస్తీర్ణాధికారిణి మంజుల, రైతులు కట్టానంతరెడ్డి, తిప్పర్తి జగన్‌మోహన్‌రెడ్డి, కొత్తపెద్దజంగిరెడ్డి, కట్ట చంద్రారెడ్డి, మాజీ సింగిల్‌విండో ఛైర్మన్ నరేందర్‌రెడ్డి, పెద్దిరెడ్డి భూషిరెడ్డి, మేడమోని శ్రీనివాసులు, కదిరె కృష్ణయ్య, దుద్దు బొందయ్య, తేనేటి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


రైతు వేదికలో రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## హమాలీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**కల్వకుర్తి, డిసెంబర్ 14, ప్రభాతవార్త:**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన తెలంగాణ సివిల్ సప్లై కార్మిక సంఘం సీఐటీయూ ఆధ్వర్యంలో కల్వకుర్తి పౌరసరఫరాల శాఖ గోదాం ముందు సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు ఆధ్వర్యంలో సమ్మె కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూరాష్ట్ర వ్యాప్తంగా 174 స్టాక్ పాయింట్లలో 4200 మంది కార్మికులు పనిచేస్తున్న వారికి మాత్రం కనీస సౌకర్యాలు లేకుండా పనిచేస్తున్నారన్నారు. అందులో భాగంగా జిల్లాలోని 7 స్టాక్ పాయింట్లలో 70 మంది కార్మికులు నెలవారి పేద ప్రజలకు ప్రతి నెల రేషన్ బియ్యం సప్లై చేస్తున్న వారికి మాత్రం తినడానికి తిండి లేదన్నారు. ప్రభుత్వం రేట్లకు సంబంధించి క్వింటాల్‌కు రూ.30లు ఇవ్వాలని డిమాండ్ చేస్తే రూ.27లు ఇస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చొకొని ఆరు మాసాలు అవుతున్న ఇప్పటి వరకు ధరల విషయంలో ఎలాంటి ప్రతిఫలం లేకపోవడం వల్లనే నిరవధిక సమ్మెకు వెళ్తున్నామన్నారు. సివిల్‌సప్లై హమాలీలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించి హమాలీలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులతో చర్చలు నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని డిమార్ చేశారు. లేకుంటే సమ్మెను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, హమాలీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్.బాలయ్య, నాయకులు జంగయ్య, భీరయ్య, యాదయ్య, పర్వతాలు తదితరులు ఉన్నారు.



సమ్మె చేస్తున్న హమాలీ కార్మికులు

## సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 14, ప్రభాతవార్త:**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం సివిల్‌సప్లై కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ సివిల్ సప్లై కార్మిక సంఘం సీఐటీయూ ఆధ్వర్యంలో పౌరసరఫరాల శాఖ గోదాం ముందు సమ్మె కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పొదిల రామయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 174 స్టాక్ పాయింట్లలో 4200 మంది కార్మికులు పనిచేస్తున్న వారికి మాత్రం కనీస సౌకర్యాలు లేకుండా పనిచేస్తున్నారన్నారు. అందులో భాగంగా జిల్లాలోని 7 స్టాక్ పాయింట్లలో 70 మంది కార్మికులు నెలవారి పేద ప్రజలకు ప్రతి నెల రేషన్ బియ్యం సప్లై చేస్తున్న వారికి మాత్రం తినడానికి తిండి లేదన్నారు. ప్రభుత్వం రేట్లకు సంబంధించి క్వింటాల్‌కు రూ.30లు ఇవ్వాలని డిమాండ్ చేస్తే రూ.27లు ఇస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చొకొని ఆరు మాసాలు అవుతున్న ఇప్పటి వరకు ధరల విషయంలో ఎలాంటి ప్రతిఫలం లేకపోవడం వల్లనే నిరవధిక సమ్మెకు వెళ్తున్నామన్నారు. సివిల్‌సప్లై హమాలీలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించి హమాలీలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులతో చర్చలు నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని డిమార్ చేశారు. లేకుంటే సమ్మెను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సివిల్‌సప్లై యూనియన్ నాయకులు హుస్సేన్, చంద్రయ్య, గోపాల్, వెంకటయ్య, రమేష్, రాజు, అరవింద్, శ్రీశైలం, సుదర్శన్, సురేష్ తదితరులు ఉన్నారు.


గోదామ్ ముందు సమ్మె చేస్తున్న హమాలీలు

## రానున్న రోజుల్లో బీఆర్ఎస్‌కు గుణపాఠం చెబుతాం...

**రాష్ట్రంలో టీడీపీకి పూర్వ వైభవం తీసుకొస్తాం.. - టీడీపీ అచ్చంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి మోపతయ్య**

**అచ్చంపేట,డిసెంబర్14,ప్రభాతవార్త:**ఉద్యమాలు, ఆత్మబలిదానాలు చేసుకొని త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నట్టేట ముంచారని, టీఆర్ఎస్ పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేయడమే కాకుండా బీఆర్ఎస్ పేరుతో దేశ ప్రజలను మోసం చేయడానికి చూస్తున్నారని, రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని టీడీపీ అచ్చంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి మోపతయ్య అన్నారు. బుధవారం అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను ఉద్యమ నాయకుడినని, రాష్ట్రాన్ని సాధించే వరకు ప్రాణాలైన అర్పిస్తానని చెప్పుకొచ్చి తెలంగాణ ప్రజలను సెంటిమెంట్‌తో మోసం చేసి గల్లీ నుంచి ఢిల్లీకి పారిపోయారని ఆయన విమర్శించారు. ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ప్రజల భవిష్యత్తు బంగారుమయంగా మారుతోందని ప్రగల్భాలు పలికిన సీఎం కేసీఆర్ రాష్ట్రం ఏర్పడిన అనంతరం సీఎం కేసీఆర్‌గా బాధ్యతలు చేపట్టి మిగులు బడ్జెట్‌గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చకుండా దుర్మార్గపు పాలనను చేపడుతూ తెలంగాణ ప్రజల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చారని ఆయన అన్నారు. కుటుంబ పాలన చేపడుతూ లక్షల కోట్లను సంపాదించి దేశ రాజకీయాలు చేస్తానని కేసీఆర్ దేశాన్ని విడిచి ఇతర దేశాలకు పారిపోవడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు.రెండు ధఫాలుగా మోసం చేస్తున్న సీఎం కేసీఆర్ మాటలను వచ్చే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు నమ్మే స్థితిలో లేరని, రానున్న రోజుల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు తగిన గుణపాఠంచెబుతారన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అధిక స్థానాల్లో గెలుపొంది నిర్ణయాత్మక శక్తిగా మారి అధికార పీఠాన్ని దక్కించుకోవడం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో టీడీపీ నేతలు రమణ, సత్యనారాయణ, మల్లేష్, బాబు, విష్ణు, తిరుపతయ్య తదితరులు ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న
టీడీపీ అచ్చంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి మోపతయ్య

## బిజెపి మండల కార్యవర్గ సమావేశం

**కెటిదొడ్డి,డిసెంబరు 14 ప్రభాతవార్త :** మండల పరిధిలోని గువ్వలదిన్నె గ్రామంలో బిజెపి పార్టీ మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశం లో మండల బిజెపి పార్టీ నాయకులు ముఖ్య అతిథిగా గద్వాల అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు హాజరయ్యారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహానందిరెడ్డి, యూత్ అధ్యక్షుడు మహాదేవ్, మండల కిసాన్‌మోర్చా అధ్యక్షుడు శ్రీపాదరెడ్డి, నందిన్నె నాగేష్ పాల్గొన్నారు.



## తుల్జాభవాని పూజకు హాజరైన టిఆర్ఎస్ నాయకులు

**గండీడ్,డిసెంబరు 14 ప్రభాతవార్త :** బల్సూర్‌గొండ తండాలో జరిగిన మోహన్‌నాయక్, గోపాల్‌నా యక్ ఇంట్లో జరిగిన తుల్జాభవాని పూజకు పిఎసిఎస్ డైరెక్టర్ జంగళ్ల వెంకట్ హాజరయ్యారు. టిఆర్ఎస్ నాయకులు మల్లేపల్లి గోవర్ధన రెడ్డి, ఎంపిటిసి బాలకిష్టయ్య, టిఆర్ఎస్ నాయకులు ఖాదర్‌భాయ్, యువ నాయకులు శ్రీనివాస్ నాయక్, అంచనపల్లి సర్పంచ్ మాసయ్య, టీచర్ రాజునాయక్, 8వ వార్డు మోహన్‌నాయక్, 9వ వార్డు వసంత గణేష్‌నాయక్, లోకేష్ నాయక్, నెహ్రూనాయక్, తండా ప్రజలు పాల్గొన్నారు.



## వ్యవసాయ అద్దె పనిముట్ల కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి భాగం...

అన్నారు. ట్రాలీలు ఉన్న సిహెచ్‌సిలు 100 రూపాయల రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించినట్ల యితే ప్రభుత్వ ఇసుకను తరలించేందుకు అనుమతి స్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉత్తమ ప్రతిభ కనబర్చిన నవాబ్‌పేట, ఆత్మకూర్ సిహెచ్‌సి సిబ్బందిని సన్మానించారు. సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ నుండి పద్మజ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ,సిఒఓ రజిత, సెర్ప్ నుండి శ్రీనివాస్, ఉమాపతి, అడిషనల్ పీడి శారద, నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల, నారాయణపేట జిల్లాల డిపిఎంలు, ఎపిఎంలు, సిసిలు, అకౌంటెంట్లు, సిహెచ్‌సి మేనేజర్లు తదితరులు హాజరయ్యారు.

## ఓటరు దరఖాస్తుల డిజిటలైజేషన్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి భాగం...

ఓటరు జాబితా రూపొందించాలని ఆమె తెలిపారు. 18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో పేరు నమోదు చేయాలని, ఆమె ఆదేశించారు. ఈ విడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీఓ పద్మావతి, తహసిల్దార్ రాజేందర్‌గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

**ఓటర్ నమోదు ప్రక్రియను**
**ఈ నెల 26వ తేదీ వరకు పూర్తి చేయాలి...**

ఓటర్ నమోదుకు ఆఫ్‌లైన్ ద్వారా వచ్చిన ధరఖాస్తులన్నీ ఆన్‌లైన్ డిజిటలైజేషన్ చేసి క్షేత్ర స్థాయిలో పరిశీలన పూర్తి చేసి డిసెంబర్ 26వ లోగా పరిష్కరించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం ఓటర్ స్పెషల్ రివిజన్ సమ్మరిపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వికాస్ రాజ్ మాట్లాడుతూ వచ్చేది ఎన్నికల సంవత్సరం కాబట్టి చివరి రోజుల్లో హడావుడి లేకుండా స్పెషల్ సమ్మరి రివిజన్ ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని సూచించారు. జిల్లాల వారిగా వచ్చిన ఫారం 6,7,8 ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ వివరాలను సమీక్షించారు. ఆఫ్‌లైన్ ద్వారా వచ్చిన ధరఖాస్తులు అన్ని ఆన్‌లైన్ డిజిటలైజేషన్ పూర్తి చేసి బీఎల్‌ఓల ద్వారా క్షేత్రస్థాయిలో పరిశీలన పూర్తి చేసి 26లోగా అన్ని పరిష్కరించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి.ఉద యకుమార్ మాట్లాడుతూ జిల్లాలో నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పరిధిలో 2507, అచ్చంపేట అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 3264, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 5664 ధరఖా స్తులు అందాయని, మొత్తం 11,435ధరఖాస్తులు వచ్చాయని, ఇప్పటికే దాదాపుగా డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయిందన్నారు. అదే విధంగా సమయంలో బీఎల్‌ఓల ద్వారా ధరఖాస్తుదారుల ఇంటికి వెళ్లి పరిశీలన ప్రక్రియ చేపట్టడం జరిగిందని, గడువు లోపల అన్ని ధరఖాస్తులు పరిశీలించి పరిష్కరించడం జరుగుతుం దన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ మోతిలాల్, ఆర్డీఓలు నాగలక్ష్మి, హనుమాన్‌నాయక్, సెక్షన్ సూపరింటెండెంట్లు శ్రీనివాసులు, సెక్షన్‌క్లర్క్ అశోక్ తదితరులు ఉన్నారు.

## కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని వదిలి వెళ్లను..!

మొదటి పేజీ తరువాయి భాగం...

అబ్రహాం ఒక సంవత్సరంలోనే చల్లా వెంకట్రామిరెడ్డితో విభేధించి పక్కకు వెళ్లిపోయినట్లు సంపత్‌కుమార్ గుర్తు చేశారు. కానీ చల్లా వెంకటరామిరెడ్డి 2014వ సంవత్సరంలో నన్ను అలంపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలిపించడం జరిగిందని చల్లా వెంకట్రాంరెడ్డి ఆదేశాలు పాటిస్తూ నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటూ అలంపూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం పనిచేశానన్నారు. కానీ 2009, 2014లో అలంపూర్ నియోజకవర్గం నుండి గెలుపొందిన ఎమ్మెల్యే అబ్రహాం నియోజకవర్గంలో అవినీతి రాజ్యమేలుతుందని లిక్కర్, ఇసుక మాఫియాతో అంటకాగుతూ మంజూరైన అయిన పనులలో కమిషన్లు,దళితబంధు పథకంలో కూడా కమిషన్లు దండుకుంటున్నట్లు ఆరోపించారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకట్రాంరెడ్డి పార్టీని వీడే సమయంలో కనీసం రెండు నిమిషాలు కూడ నాతో చర్చించలేదని ఈ విషయంలో నాకు చాలా కలిగించిందని ఉద్వేగంతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నుండి నాయకులు పార్టీలు మారడం కొత్తేమి కాదని కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, అలంపూర్ నియోజకవర్గంలో నన్ను ఆదరించారని ఇకముందు కూడా ఆదరించాలని కాంగ్రెస్ పార్టీని వదిలి వెళ్లనని కార్యకర్తలను కోరారు. సమావేశంలో జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పటేల్ ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ సుజాత, రామకృష్ణారెడ్డి, దేవేంద్ర, అలంపూర్ తాలూకా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రవల్లి సర్పంచ్ రవి, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

# రైతుల సంతోషం కోసమే రైతు సంబరాలు

- దేశంలోని రైతులను గౌరవించిన ఏకైక నాయకుడు సీఎం కెసిఆర్
- అన్నదాత ఆత్మీయ సంబరాలు ప్రారంభించిన ఎమ్మెల్యే సతీమణి

**మల్దకల్, డిసెంబరు 14 ప్రభాతవార్త:** గద్వాల నియోజకవర్గంలో మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు జాతర సందర్భంగా అన్నదాత ఆత్మీయ సంబరాలను ఎమ్మెల్యే సతీమణి బండ్లజ్యోతి కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా రైతుసంబరాలను వృషభరాజులకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఎద్దుల బండలాగుడు పోటీలు ప్రారంభించారు. ఎమ్మెల్యే సతీమణి జ్యోతిని శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కరోనా కష్టకాలంలో దేశం యావత్ బంద్ అయినా వ్యవసాయం మాత్రం ఆగకుండా కొనసాగిందని అన్నారు. దేశ ప్రజలకు అన్నంపెట్టే రైతు పరబ్రహ్మగా రైతు లేనిదే ఈ ప్రపంచం లేదని, రైతే ఎజెండాగా పని చేస్తున్న ఏకైక రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రం అని తెలిపారు. బిఆర్ఎస్‌తో దేశంలోని రైతులకు రైతురాజ్యం రావాలని కృషి చేస్తూ అగ్లీబార్ కిసాన్ కా సర్కార్ అనే నినాదంతో సీఎం కెసిఆర్ ఢిల్లీలో పార్టీ కార్యాలయా



పోటీలలో పాల్గొన్న రైతులు



వృషభరాజుల పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సతీమణి జ్యోతి

న్ని ప్రారంభించడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సీఎం కెసిఆర్ రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతు బంధు, రైతుభీమా, 24 గంటల కరెంటు సబ్సిడి, ఫర్టిలైజర్, రైతు సమావేశం నిర్వహించడానికి రైతు వేదికలు ఏర్పాటు చేశారన్నారు. ఎరువులు అందుబాటులో ఉంచి, వ్యవసాయాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం ముందుకెళ్తుందని అన్నారు. కరోనా సమయంలో వరి కొనుగోలు కేంద్రాలు పెట్టి కరోనా సమయంలో వరి కొనుగోలు కేంద్రాలు పెట్టి రైతులు పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు వెంటనే వారి ఖాతాలో డబ్బులను జమచేయడం జరిగింది. నడిగడ్డ ప్రాంతంలో రైతు సంబరాలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని ఎంతో అంగరంగ వైభవంగా వేలాదిమంది రైతులు సంబరాల్లో పాల్గొనడం జరుగుతుందన్నారు. నా ఎద్దులు కూడా సంబరాల్లో పాల్గొనడం జరుగుతుందని త్వరలోనే కోనసీమ మాదిరిగా గతంలో పాత పాలమూరు జిల్లాలో రైతు బొంబాయి, మహారాష్ట్ర, కర్ణాటక చేస్తే ప్రాంతలకు వెళ్లి కూలీలు పని చేసే వారు కాని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కెసిఆర్ రైతుల కొరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ ప్రాంతాల నుండి తిరిగి వారి గ్రామాలలో వ్యవసాయం పనులు చేస్తూ ఇప్పుడు ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాల నుండి కూలీలుగా ఈ ప్రాంతంలో పనిచేయడం రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. గతంలో వ్యవసాయం అంటే దండగ అనేవారని ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వంలో వ్యవసాయాన్ని పండగ చేస్తున్నారని అన్నారు. తిమ్మప్పస్వామి ఆశీస్సులతో రైతులకు, పాడి పరిశ్రమలు, వ్యాపారాలు, అన్ని వర్గాల ప్రజలు ఐశ్వర్యం, ఆరోగ్యంతో నిండు నూరేళ్ల జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నానని అన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కెటిఆర్ యువసేన ప్రధాన కార్యదర్శి కృష్ణకుమార్‌రెడ్డి, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, వైస్ ఎంపిపి వీరన్న, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటన్న, సర్పంచ్ యాకోబు, ఆలయ కమిటి ఛైర్మన్ ప్రహ్లాదరావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, నరెందర్ మధునాయకి, చంద్రశేఖర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, ఆంజనేయులు, నారాయణ, పరశురాముడు, మహ్మద్ అలీ, భాస్కర్‌గౌడ్, రామకృష్ణ నాయుడు, కిరణ్, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సతీమణి జ్యోతిని సన్మానిస్తున్న దృశ్యం

## 15వ తేదీన డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఔట్ సోర్సింగ్ పద్ధతిలో ఇంటర్వ్యూలు

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 14 ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జాతీయ ఆరోగ్య మిషన్, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రారంభిచనున్న కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించుటకు 28మంది డేటా ఎంట్రీఆపరేటర్లను ఔట్ సోర్సింగ్ పద్ధతిలో నియమించుటకు అర్హులైన అభ్యర్థుల నుండి ఈనెల 15వ తేదీన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. రవిశంకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ బయోడేటాఫామ్, ఒరిజినల్ సర్టిఫికేట్‌తో డీఎంహెచ్ఓకార్యాలయంలో ఇంటర్వ్యూకు హాజరుకాగలరని తెలిపారు. వివరాలకుడబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. వనపర్తి. తెలంగాణ. గవర్నమెంట్. ఇన్ వెబ్‌సైట్‌ను చూడగలరని ఆయన తెలిపారు.

## గ్రామీణ సమస్యలను ప్రణాళికబద్ధంగా పరిష్కరించాలి

**వనపర్తి టౌన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త:** జిల్లాల్లోని అన్ని గ్రామాల్లో స్థానిక సమస్యలు ప్రణాళికబద్దంగా పరిష్కరించాలని జిల్లా కార్యదర్శి కె. విజయ రాములు డిమాండ్ చేశారు. బుధవారం ముందుగా అంబేద్కర్ వద్ద నిరసన తెలిపిన పాన్‌గల్ తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి పైప్‌లైన్లు, ఇళ్ల స్థలాలు, ఇళ్లు, పింఛన్లు, రేషన్ కార్డుల సమస్య ఉందని అన్నారు. జిల్లాలో సుమారు 300మందికి ఇళ్ల స్థలాల పట్టాలిచ్చి స్థలాలు చూపలేదని అన్నారు. పాన్‌గల్ మండలం కెతెపల్లి, మల్లాయిపల్లి, మహ్మదాపూర్, చిక్కెపల్లి, వనపర్తి మండలం కడుకుంట్ల, అప్పాయిపల్లి, చిట్యాల రోడ్డు, వనపర్తి మున్సిపాలిటీ పరిధి పీర్లగుట్ట, అమరచింత మున్సిపాలిటీ పరిధి దుంపాయుకుంట తదితర ప్రాంతాల్లో ఈ సమస్య ఉందన్నారు. యుద్ధ ప్రాతిపదికన సర్వే చేసి స్థలాలు చూపాలని డిమాండ్ చేశారు. ఇళ్లుకు రూ. 3లక్షల సహాయానికి అర్హత వస్తుందని అన్నారు. ముందు ప్రకటించినట్లు ఇంటికి రూ. 5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అపంతరం 20 డిమాండ్ లతో కూడిన వినతిపత్రం తహసిల్దార్ యేసయ్యకు అందజేశారు. తన పరిధజ ఉన్న వాటిని తీరుస్తామని తక్కినవి సంబందిత శాఖలకు పంపుతామని తహసిల్దార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయు జిల్లాఅధ్యక్షులు కె. శ్రీరామ్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సంతోష్, కుతుబ్, మండల కార్యదర్శి డంగు కురుమయ్య, నాయకులు కాకాంచిననారాయణ, చిన్న కురుమయ్య, కురువ హనుమంతు, పెంటయ్య, మల్లిపు బాలస్వామి, డబ్బా కాశన్న, వేమన్న, అలివేలమ్మ, వెంకటయ్య, బొక్కలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో 1వ తరగతి జనరల్ కోటాలో సీట్ల ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 14 ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 2022-23 సంవత్సరానికి బెస్ట్ అవైలబుల్ పాఠశాల (ప్రతిభ హై స్కూల్) వనపర్తిలో 1వ తరగతి (డే స్కాలర్స్)లో అదనంగా వచ్చిన సీట్లలో (9), జనరల్ కోటాలో మిగులు సీట్ల ప్రవేశానికి ఈనెల 16, 17వ తేదీలలో దరఖాస్తులు చేసుకోగలరని ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారిని నుషిత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు వనపర్తి వాసులై ఉండాలని, మీ సేవ ద్వారా పొందిన కులం, ఆదాయం, స్థానిక ధృవీకరణ పత్రం, జనన ధ్రువీకరణ పత్రం జత చేయవలసిందిగా ఆమె తెలిపారు. 1వ తరగతి నందు ప్రవేశం కోరు విద్యార్థులు 01/06/2016 నుండి 31/05/2017 మధ్య జన్మించి ఉండాలని ఆధార్ కార్డు, రేషన్ కార్డుతో పాటు ఫోటో జత చేయాలని ఆమె సూచించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ. 1లక్ష50వేలు, పట్టణ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రుల వార్షికాదాయం రూ. 2లక్షలు మించరాదని ఆమె తెలిపారు. ఒక కుటుంబం నుండి ఒకరికి మాత్రమే అవకాశం ఉంటుందని, గతంలో ప్రవేశం పొందిన కుటుంబం నుండి దరఖాస్తు చేసుకొనుటకు అనర్హులని ఆమె సూచించారు. ధ్రువపత్రాలను గెజిటెడ్ సంతకంలో ఈనెల 17వ తేదీలోపు జిల్లా షెడ్యూల్ కూలాల కార్యాలయంలో సమర్పించాలని ఆమె సూచించారు.

## నేడు మంత్రి నిరంజన్‌రెడ్డి రాక

**ఖిల్లాఘణపురం, డిసెంబర్ 14 ప్రభాతవార్త:** మండల పరిధిలో నూతనంగా నిర్మించిన చెక్ డ్యాములను ప్రారంభించడానికి నేడు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మండలంలోని విస్తృతంగా పర్యటించనున్నారని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య తెలిపారు. మధ్యహ్నం 1గంటలకు కర్ణెతాండ, వీరాంజనేయ లిఫ్ట్‌ను సందర్శించి మధ్యాహ్నం 2గంటలకు సల్కలాపురం చెక్‌డ్యామ్, 2.30గంటలకు అప్పారెడ్డిపల్లి చెక్ డ్యామ్ పనులను పరిశీలిస్తారని తెలిపారు. 3గంటలకు గణప సముద్రం రెనోవేషన్ పనులను పరిశీలన, 3.30గంటలకు వెంకటంపల్లి చెక్ డ్యామ్ ను సందర్శిస్తారని వివరించారు. మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ కార్యకర్తలు సకాంలో మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

**వంగూరు, డిసెంబర్14, ప్రభాతవార్త:** వ్యవసాయ కార్మిక సంఘం 3వ రాష్ట్ర మహాసభలు ఈ నెల 29 నుంచి 31వ తేదీ వరకు ఖమ్మంలో నిర్వహించడం జరుగుతుందని, ఆ మహాసభలను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు శివరాములు అన్నారు. వంగూరు మండల కేంద్రంలో రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మహాసభలకు మండలంలోని వ్యవసాయ కార్మికులు, ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. కేరళ రాష్ట్రంలో ఉపాధి కూలీలకు రోజుకో రూ. 600లు అందిస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో కూడా కూలీలకు రూ. 600లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వంగూరు మండలంలోని దళితుల ందరికి దళితబంధు అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి, జిల్లా కమిటీ సభ్యులు శంకర్, వెంకటయ్య, నాయకులుసత్యనారాయణ, బాలయ్య, మల్లేష్, నర్సింహ్మ తదితరులు ఉన్నారు.

## వనపర్తి మున్సిపాలిటీలో అవినీతి ఆధారాలతో ఆడియో ద్వారా నిరూపిస్తా

- అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్

**వనపర్తి టౌన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త:** వనపర్తి మున్సిపాలిటీలో జరిగిన అవినీతి ఆధారాలతో ఆడియో ద్వారా నిరూపిస్తానని అచలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ అన్నారు. బుధవారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సంపాదనే ధ్యేయంగా పని చేస్తే ప్రజల నుండి తిరస్కారం తప్పదని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా ప్రజల కోసం, ప్రజల ఆస్తులు కాపాడానికి మాత్రమే పని చేస్తున్న అచలపక్ష ఐక్యవేదిక పై అవాకులు చెవాకులు మాట్లాడారని విమర్శించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులతో వనపర్తిలో సంస్కారహితంగా, సామాజిక సేవ చేస్తూ ప్రజల కోసమై పోరాడుతున్నామని తెలిపారు. అంతేగాని మున్సిపాలిటీలో జరుగుతున్న అక్రమాలు అవినీతి బైటకు తీసినంత మాత్రాన అదుపుతప్పి మాపై అంతు చూస్తాం ఖబర్దార్ వంటి మాటలతో స్థాయి తగ్గించుకోవద్దని హితవు పలికారు. వనపర్తిలో రూ. 2కోట్లు ఖర్చు పెట్టి గెలిచారని, రూ. 10కోట్లు సంపాదించుకోవాలని ఒకరు, రూ. 5కోట్లు సంపాదించి వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో గెలిచి ఛైర్మెన్ కావాలని ఒకరు పోటీ పడుతున్నట్లు ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారని తెలిపారు. ఎవరు అవినీతి చేస్తున్నారో ప్రజలుగుర్తు పట్టారని అన్నారు. ప్రభుత్వమే ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేసిందని తెలియదా అని ప్రశ్నించారు. ప్రజావాణిలో తిన్నవారు ఒకరు అధినాయకులతో తిట్లు తిన్న వారు మరొకరిని అన్నారు కలిసి మమ్ముల్ని తిట్టడానికి విలేకరుల సమావేశం పెట్టారని తెలిపారు. ప్రజల కోసం పోరాడుతున్న మాపై తిట్లతో దాడి చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాయాలని చూస్తున్న ప్రజలే బుద్ధి చెప్తారని హెచ్చరించారు. పాలిటెక్నిక్ కళాశాలలో చెట్లు అమ్ముకున్నారని విమర్శించారు. బతుకమ్మ చీరలు టైలర్ షాప్‌లో పెట్టి అమ్ముకున్నావారి గురించి, కరోనా టైంలో మంత్రి ఇచ్చిన బియ్యాన్ని ప్రజలకు ఇవ్వకుండా అమ్ము కున్నా వారి వివరాలను బయటపెడతామని తెలిపారు. అంతేకాకుండా వనపర్తి మున్సిపాలిటీలో జరిగిన అవినీతిని కూడా బయటపెడతామని సతీష్ తెలిపారు. కార్యక్రమంలో చిరంజీవి, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, జానంపేట రాములు, పొట్టినేని గోపాలకృష్ణ నాయుడు, గౌస్ పాష, పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సతీష్ యాదవ్

## విద్య ద్వారానే పేదరిక నిర్మూలన సాధ్యం

- ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి మండల జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్

**వెల్దండ, డిసెంబర్ 14, ప్రభాతవార్త:** విద్య ద్వారానే పేదరిక నిర్మూలన సాధ్యమవుతోందని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి మండల జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 300 విద్యార్థినులకు బుధవారం ఉప్పల చారిటుబల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల వెంకటేష్ అందించారు. ఈ సందర్భంఆ ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ పేదరికంలో ఉన్న విద్యార్థులను అగ్రభాగన నిలిపేందుకే అన్ని విధాలుగా కృషి చేస్తున్నామన్నారు. 20 వేల మంది విద్యార్థులకు క్రీడా దుస్తులను అందించామని, పేద, ధనిక బేధాలు లేకుండా ఏకరూప దుస్తులను పంపిణీ చేస్తున్నామన్నారు. విద్యార్థులు ఉన్నతంగా చదివి తల్లిదండ్రుల కళలను సాకారం చేయాలన్నారు. పాఠశాలకు మంచినీటిశుద్ధి కేంద్రాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తలకొండపల్లి మండల ఎంపీపీ నిర్మల శ్రీశైలం, నాయకులు పూరి రమేష్, చిత్తరంజన్, రాఘవేందర్ తో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.



విద్యార్థినులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలి

- మున్సిపల్ ఛైర్మన్ గట్టు యాదవ్, మంత్రి సతీమణి వాసంతి

**వనపర్తి టౌన్, డిసెంబర్ 14 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో బుధవారం పాతబజార్ కాళీమాత గుడి సమీపంలో మాధవరావు సునీల్ వాల్మీకి జన్మదిన సందర్భంగా జరుగుతున్న సాయినేత్రాలయ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో డా. సంతోష్ యాదవ్ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సతీమణి వాసంతి, మాజీ మున్సిపల్ ఛైర్మెన్ గౌడ్, జడ్పీ ఛైర్మెన్ లోక్‌నాథ్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ కృష్ణ, నీలస్వామి, ఎర్ర శ్రీను, మాజీ కౌన్సిపల్ వసంత, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులుగులాం ఖాదర్ ఖాన్ సందర్శించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరంలో జరుగుతున్న చెకప్ గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ముందు ముందు ఇదే స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కంటి వైద్య శిబిరంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని 250మంది కంటి చూపు చికిత్స చూపించుకోవడం జరిగింది. దాదాపు పాత బజార్ ప్రాంతంలో కంటి సమస్యలతో ఉన్న ప్రజలందరు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వినియోగించుకున్నారు. ఉచిత కంటి వైద్య శిబిరాన్ని విజయవంతం చేసిన మాధవరావు సునీల్ వాల్మీకి మిత్రబందం ఎన్. వెంకటేష్, ప్రణీత, ప్రశాంత్, కార్తీక్, ఖాదర్, జస్వంత్, జాషువా, ఉదయ్, అరుణ్, ఆవుల కార్తీక్, గోపి, శ్రీనాథ్, గొంది భరత్, తదితరులు ఉన్నారు.



కంటి వైద్య శిబిరాన్ని సందర్శించిన మంత్రి సతీమణి, మున్సిపల్ ఛైర్మన్

## వ్యవసాయ మార్కెట్లో జరుగుతున్న అవినీతిని అరికట్టాలి

- రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వరిచారి

**వనపర్తి రూరల్, డిసెంబర్ 14 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా రైతు సంఘం కార్యదర్శి పరమేశ్వరిచారి ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పరమేశ్వరిచారి మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ లో రైతులు పండించిన వేరుశనగ మార్కెట్ కు తీసుకురాగా మార్కెట్ వారు నెంబర్ వన్ రకాన్ని రూ. 8500, మధ్యరకం వేరుశనగ రూ. 7489, మూడవ రకం వేరుశనగ రూ. 6589 ధరలతో మార్కెట్‌లో బుధవారం కొనుగోలు చేయడం జరిగిందని కనీసం ఇంత పెద్ద మార్కెట్‌లో రేట్ల బోర్డు ఏర్పాటు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యం అని అన్నారు. ఇప్పటికైనా కనీసం బోర్డు ఏర్పాటు చేసి ఏ గ్రేడ్, బిగ్రేడ్ అనే విధంగా రేట్లు బోర్డుపై రాసే విధంగా అధికారులు చూడాలని లేనిపక్షంలో రైతులను పెద్దఎత్తున సమకూర్చి ధర్నా కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు మల్లేష్ సాగర్, నరసింహా, రాజు, నారాయణ, వెంకటయ్య, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించిన పరమేశ్వర చారి

## కుష్టు వ్యాధి సర్వేలపై పరిశీలన

**మదనాపురం, డిసెంబర్14 ప్రభాతవార్త:** మదనాపురం మండల ఆరోగ్య విస్తరణ అధికారి రవీంద్ర గౌడ్ తిరుమాలయపల్లి గ్రామాన్ని సంద ర్శించి కుష్టు వ్యాధి సర్వేను పరిశీలించడం జరిగింది. అలాగే కుష్టు వ్యాధి అనుమానిత లక్షణాలు ఉన్నటువంటి వ్యాధిగ్రస్తులను స్క్రీనింగ్ చేయడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా కుష్టువ్యాధి లక్షణాలు స్పర్శలేని గోధుమరంగులో మచ్చలు కలిగి ఉండడం అలాగే నరాల వాపు లేక పొప్పి కలిగి ఉండడం, గోధుమరంగు మచ్చలపైన వెంట్రు కలు లేకుండా ఉండడం, కనుబొమ్మలపైన వెంట్రుకలు రాలిపోవడం చెవిపైన చర్మంధర సరిగా ఉండడం మచ్చలు మెరుస్తూ ఉండడం మొదలైన లక్షణాలను గమనించవచ్చు ఒకవేళ అనుమానిత వ్యక్తులను పరిశీలించి కుష్టు వ్యాధిని గుర్తించినట్లుయితే వారికి ఆరు నెలల నుండి ఒక ఒక సంవత్సరం వరకు మల్టీ డ్రగ్ థెరపీ ద్వారా ఉచితంగామందులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్త సుభాషిని, విజయ్ పాల్గొన్నారు.



## దేవాలయాభివృద్ధికి విరాళం అందజేత

**అచ్చంపేట, డిసెంబర్ 14, ప్రభాతవార్త:** అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని ఉమామహేశ్వర దేవస్థాన అభివృద్ధికై రూ. 25116లను అచ్చంపేట పట్టణానికి చెందిన గుండ రాజేశ్వరిశ్రీనివాసులు, హరణ్యదినేష్ కుటుంబ సభ్యులు ఆలయ చైర్మన్ కందుకూరి సుధాకర్‌కు అందించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కుటుంబ సభ్యులను శాలువా, పూలమాలలతో సన్మానించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన వారికి తీర్థప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో ఈఓ శ్రీనివాసులు, ఆలయ అర్చకులు, సిబ్బంది ఉన్నారు.



విరాళ దాతను సన్మానిస్తున్న దృశ్యం

## ఆలయాభివృద్ధికి బీజేపీ నేత ఆర్థిక సహాయం



ఆలయాభివృద్ధికి విరాళం అందజేస్తున్న బీజేపీ నేత సతీష్ మాదిగ

**అచ్చంపేట, డిసెంబర్ 14, ప్రభాతవార్త:** అచ్చంపేటపట్టణంలోని శ్రీ మల్లాలమ్మ మాత విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న బీజేపీ నేత సతీష్ మాదిగ ఆలయాభివృద్ధికి రూ. 1లక్ష విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా విగ్రహ ప్రతిష్ట నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొనడం శుభసూచికమన్నారు. ఆలయాభివృద్ధిలో పాలు పంచుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. అచ్చంపేట నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. రానున్న రోజుల్లో అచ్చంపేట నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో బీజేపీ జెండాను ఎగురవేసి పార్టీ బలోపేతానికి కృషి చేసి రానున్న ఎన్నికల్లో అచ్చంపేట జెండాపై బీజేపీ జెండాను ఎగురవేయడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీనాయకులు రమాకాంత్, రేణయ్య, మంగ్య నాయక్, బాలాజీ, శివచంద్రగౌడ్, చందులాల్‌చౌహాన్, సైదా, నరేష్, శరత్, కార్తీక్‌రెడ్డి, అచల్, సుధాకర్, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## రక్తదాన శిబిరం విజయవంతం

**ఖిల్లాఘణపురం, డిసెంబర్14 ప్రభాతవార్త:** రక్తదానం చేయండి ప్రాణ దాతలు కండి అనే నినాదంతో బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఆదేశాల మేరకు రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎంపీడీఓ విజయ్ కుమార్, నయాబ్, తహసిల్దార్ పరమేష్, మండల వైద్యఅధికారి రంజిత్‌రెడ్డి, రక్తదాన శిబిరంలో మొదటగా రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సంస్థ జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యుడె అహ్మద్ మాట్లాడుతూ రక్తదానం చేయడంతో ఒకరి ప్రణాలు కాపాడిన వారు అవుతారని ఆకాంక్షించారు. రక్తదానం చేయడంతో ఆరోగ్యవంతమైన జీవితం లభిస్తుందని అన్నారు. రక్తదానం చేయడంతో శరీరంలో కొత్త రక్తం తయారవుతుందని అన్నారు. రక్తదాన శిబిరంలో 20 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు తెలిపారు. రక్తదానం చేసి వారికి ప్రశంసాపత్రా లను సంస్థ వారు అందించారు. ఈ కార్యక్రమంల ఎంపీడీఓ విజయ్ కుమార్, డిప్యూటీ తహసిల్దార్ పరమేష్, ఎంపీఓ రాజు, మండల వైద్యాధికారి రంజిత్‌రెడ్డి, ఏపీఓ సత్యనారాయణ, పంచాయితీ కార్య దర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



## కమిషనర్‌కి వినతి



**అమరచింత, డిసెంబర్14 ప్రభాతవార్త:** మున్సిపాలిటీ సీఐటీయు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కమిషనర్ కి సీఐటీయు మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్. ఎన్ రమేష్ మాట్లాడుతూ కార్మికులకి ఏరియల్స్ వెంటనే ప్రకటించాలని అదే విధంగా బట్టలు, మాస్కులు, చెప్పులు ఇవ్వాలని పీఎఫ్ పీఎస్ఐ సౌకర్యం అందరికి వర్తింపజేయాలని, మున్సిపల్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఎమ్. ప్రభాకర్, నాయకులుహరికృష్ణ, సునీల్, శ్రీను, రవీందర్, చిన్న, కాకి శ్రీను, జిలాని, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

**ఖిల్లాఘణపురం, డిసెంబర్ 14 ప్రభాతవార్త:** కాంగ్రెస్ శ్రేణులపై దాడిరి పాల్పడడం పిరికిబందల చర్యగా అభిమానిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను తెలంగాన తల్లి విగ్రహం సాక్షిగా దగ్ధం చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మర్యాద రామకృష్ణా రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ వికలాంగుల సంఘం అధ్య క్షులు గంజాయి రమేష్ మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సోషల్ మీడియా నిర్వాహకులు కాంగ్రెస్ పార్టీ రాజకీయ విశ్లేషకులు సునీల్ కొనుగలు కార్యాలయంపై దాడికి పల్పుడి ఆఫీస్ ఫర్నిచర్‌ను ధ్వంసం చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలకు ఓర్వలేక సీఎం కేసీఆర్ కక్షపూరితంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై పోలీసులతో దాడి చేయించారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర పోలీసులు టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలుగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకొని రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఒక్కరికి వాక్ స్వాతంత్రం ఉందని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో సీఎం కేసీఆర్‌కు ప్రజాక్షేత్రంలో భంగపాటు తప్పదని అన్నారు. పోలీసుల దుశ్చర్యను ఖండిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎంపీటీసీ విజయలక్ష్మీ బాలరాజు, కృష్ణయ్య యాదవ, దేవన్న యాదవ్, బాల్ రెడ్డి, వాస నాగేశ్వర్, ప్రభాకర్ రెడ్డి, చెన్నయ్య, డా. నరేందర్ గౌడ్, అనిల్ యాదవ్, లింగస్వామి, అజీమ్, యాదయ్య, ఖదీర్, కార్యకర్తలు పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

## ఎంసిల్ మైనంతో పట్టుబడిన మహిళా అభ్యర్థి.. డిస్‌క్వాలిఫై చేసిన ఎస్పీ

● అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు: ఎస్పీ వెంకటేశ్వర్లు


డిస్‌క్వాలిఫై అయిన మహిళా అభ్యర్థి


మహిళా అభ్యర్థి ఎత్తు పెరిగేందుకు తలపై వాడిన ఎంసిల్

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 14 ప్రభాతవార్త:** పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై పోస్టుల ఎంపి కలో భాగంగా బుధవారం మహి ళా అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు ఉదయం 5 గం.లకు ప్రారం భమయ్యాయి. ఈ సందర్భంగా ఓ మహిళ అభ్యర్థి తన ఎత్తు పెంచు కునేందుకు తలలో ఎంసిల్ మైనంతో వచ్చింది. ఈ క్రమంలో ఎత్తు కొలిచే పరికరంపై ఆమె నిల్చున్నప్పుడు సెన్సర్లు స్పందించకపోవ డంతో మహిళ అధికారి అభ్యర్థి తలను పరిశీలించగా ఎంసిల్ మైనం అతికించిన తీరును గుర్తించారు. దీనిపై స్పందించిన ఎగ్జామ్స్ చీఫ్ సూపరింటెండెంట్ ఎస్పీ ఆర్.వెంకటేశ్వర్లు ఆమెను డిస్‌క్వాలిఫై చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై పోస్టుల భర్తీ ఎంపికలో ఆధునిక టెక్నాలజీతో పాటు సిసి కెమె రాలు, పోలీస్ అధికారుల నిశిత పరిశీలన ఉంటుందని అన్నారు. పర్యవేక్షణ అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎటు వంటి అవకతవకలకు పాల్పడినా చర్యలు తప్పవని పేర్కొన్నారు. అభ్యర్థి ఎత్తుకొలిచే ఎలక్ట్రా నిక్ పరికరంపై నిలుచున్నప్పుడు తలపై, కాళ్లకింద పూర్తిస్థాయిలో సరైన స్పర్శ ఉన్నప్పుడే సెన్సర్లు స్పందిం చి ఎత్తు, బరువు సూచిస్తాయని తెలిపారు. అదేవిధంగా పరుగు పోటీ, ఇతర ఈవెంట్లలో కూడా రేడియో ఫ్రీక్వెన్సీ విధానాన్ని ఉపయోగిస్తున్న విషయం ఎస్పీ గుర్తు చేశారు. అభ్యర్థులు తమ వ్యక్తిగత సత్తువపై నమ్మకంతో ఈవెంట్లలో పాల్గొని విజయం సాధించేందుకు కృషి చేయాలని ఎస్పీ సూచించారు. చీఫ్ ఎగ్జామ్స్ డా.చేతన పరిశీలించారు.

## వనపర్తి మార్కెట్ కమిటీ పాలక వర్గంలో శివశంకర్‌కు చోటు

**మంత్రి నిరంజన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన శివశంకర్**

**క్రమ శిక్షణ కలిగిన కార్యకర్తగా గుర్తింపు..**


వనపర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఎన్నికైనా శివశంకర్

**పెద్దమందడి,డిసెంబర్ 14 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గట్ట ఖానాపూర్ గ్రామానికి చెందిన టీఆర్ఎస్ సీనియర్ నేత నడిమింటి శివశంకర్‌ను వనపర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమిస్తూ మంత్రి నిరంజన్ రెడ్డి క్యాంపు కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా శివశంకర్ మంత్రి నిరంజన్ రెడ్డి కృతజ్ఞ తలు తెలిపారు. గత 25 సంవత్సరాల క్రితం టీడీపీలో కొనసాగిన మంత్రి నిరంజన్‌రెడ్డికి అప్పటి నుండే శివశంకర్ అనుచరునిగా, అంకిత బావం కలిగిన కార్యకర్తగా ఉంటూ వస్తున్నారు. నిరంజన్ రెడ్డి పిలుపుమేరకు టీడీపీ లో ఎంపీటీసీగా ఉన్నప్పటికి టీడీపీకి రాజీనామా చేసి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షునిగా ఉన్న నిరంజన్‌రెడ్డి సమక్షంలో టీఆర్ఎస్ లో చేరి క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పని చేస్తూ వస్తున్నారు. ఇటీవల జరిగిన హుజురాబాద్, మునుగోడు ఉప ఎన్నికల్లో పార్టీ తరుపున గత 20రోజుల పాటు ప్రచారం నిర్వహించారు. పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటున్నారు. శివశంకర్‌కు డైరెక్టర్ పదవి ఇవ్వ డం పై ఎంపీపీ మేఘారెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, జడ్పీటీసీ రఘుపతి రెడ్డి, మండల టీఆర్ఎస్ అధ్యక్షులు వేణు యాదవ్, తదితరులు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## మున్సిపాల్టీలను అభివృద్ధి చేసేందుకు అధికారులు కృషి చేయాలి: జిల్లా అదనపు కలెక్టర్



**వనపర్తి ప్రతినిధి,డిసెంబరు 14 ప్రభాతవార్త:** జిల్లాలోని మున్సి పాలిటీలను అభివృద్ధి చేసేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలని, పనులలో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయా లని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానికసంస్థలు) ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కొత్తకోట మున్సిపాలిటీ నుండి వనపర్తి మున్సిపాలిటీ వరకు ఏర్పాటు చేసిన హరితహారం, అవెన్యూ ప్లాంటేషన్‌ను ఆయన పరిశీలిం చారు. కొత్తకోట మున్సిపాలిటీ, కానాయపల్లి, సంకిరెడ్డి పల్లి, ఈదుల బావితండా, రాజాపేట, వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని హరితహారం మొక్కలను, పారి శుధ్య పనులను, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలోని గరుడ పుష్కరిణిని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా ఆకర్షణీయంగా ఉండేలా మొక్కలు నాటాలని, ముళ్లచెట్లను తొలగించాలని ఆయన సూచించారు. ఆయా గ్రామ పంచా యతీలలోని పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిది ద్దాలని ఆయన తెలిపారు. ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే త దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు. అనంతరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పరిధిలోని పుష్కరిణి పునరుద్ధరణ పనులను వేగవంతం చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆయన ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట వన పర్తి, కొత్తకోట మున్సిపల్ కమిషనర్లు విక్రమ్ సింహారెడ్డి, వెంకటేశ్వర్లు, అదనపు డిఆర్‌డిఓ, ఎంపి డిఓలు,ఎంపిఓలు, ఎపిఓలు,పంచాయతీ సెక్రెటరీలు,టెక్నికల్ అసిస్టెంట్లు,ఎఫ్ఎలు, సర్పంచ్‌లు, డిఈ, ఏఈలు హేమలత, ఏఈ భాస్కర్, మున్సిపాలిటీ సిబ్బంది, గ్రీన్‌టీం సభ్యులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**లింగాల,డిసెంబరు 14 ప్రభాతవార్త:** మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామానికి చెందిన బోయరెడ్డి ఎల్లమ్మ అనారోగ్యంతో బుధ వారం మృతి చెందింది. విషయం తెలుసు కున్న కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు శ్రీనివాస్ రాథోడ్ కుటుంబాన్ని పరామర్శించి మృతదే హానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతి చెందిన కుటుంబ సభ్యులకు రూ. 3 వేల ఆర్థికసాయం అందించి 50 కిలోల బియ్యం దశదినకర్మకు ఆర్థిక సహాయం చేసి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భాస్కర్, కాంగ్రెస్ నాయకులు అబ్దుల్లా, నేనా అంజి, చంద్రు, గణపతి, నిరంజన్, సలీం,చందు, బాల, సోమ్లా, దస్తగిరి, యాదయ్య, గోపాల్, రవి, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సోషల్ మీడియా వార్ రూమ్‌పై దాడి చేయడం తగదు

**కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొత్త నాగేశ్వర్‌రావు**

**లింగాల,డిసెంబరు 14 ప్రభాతవార్త:** కాంగ్రెస్ సోషల్ మీడియా వార్ రూమ్‌పై దాడి చేయడం తగ దని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొత్త నాగేశ్వర్‌రావు అన్నారు. బుధ వారం లింగాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సోషల్ మీడియా వార్ రూమ్‌పై దాడి చేయడాన్ని నిరసిస్తూ సీఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొత్త నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షులు వంశీకృష్ణ ఆదేశాలతో కాంగ్రెస్ సోషల్ మీడియా వార్ రూమ్‌పై దాడికి నిరసనగా సీఎం కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరి గిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలను చూసి జీర్ణించుకోలేక రాబోయే ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో ఇలాంటి దాడులు చేయించడం సరికా దన్నారు. అరెస్టు వారెంట్ లేకుండా ఎలాంటి నోటీ సులు ఇవ్వకుండా నిబంధనలు ఉల్లంఘించి టిఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ సోషల్ మీడియా వార్ రూమ్‌పై దాడిచేయడం చట్టవిరుద్దమని పేర్కొన్నారు. పోలీసులు టిఆర్ఎస్ పార్టీకి అనుకూ లంగా ఉంటూ కార్యకర్తల లాగా పనిచేయడం ఏంటని ప్రశ్నించారు. టిఆర్ఎస్ పార్టీకి ప్రజలు రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గర పడ్డాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు డా. శ్రీనివాస్‌రాథోడ్, టౌన్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, మహిళా అధ్యక్షు రాలు ఇందిరమ్మ,ఎస్టీసెల్ ఛైర్మన్ శ్రీశైలం,ఉపసర్పంచ్ శ్రీశైలం, మాజీ సర్పంచ్ మల్లయ్య, పార్టీ నాయకులు వెంకటయ్యగౌడ్, జాకీర్, యూత్ నాయకులు జైపాల్‌రెడ్డి, దస్తగిరి, కొండ్రెడ్డి, రాజేష్, రవి, జనార్ధన్ పాల్గొన్నారు.



## జిల్లా అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేయాలి

- పట్టణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలందించాలి
- ప్రభుత్వ ఆసుపత్రిల్లో సాధారణ కాన్పులు అయ్యే విధంగా వైద్య సిబ్బంది కృషి చేయాలి
- 3,4వ స్థాయి సంఘం సమావేశంలో జిల్లా జడ్పీ ఛైర్మన్ ఆర్.లోక్‌నాథ్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పరిషత్ ఛైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 14 ప్రభాతవార్త:** జిల్లా అభివృద్ధికి వివిధ శాఖల ద్వారా చేపట్టిన కార్యక్ర మాలను అధికారులు పూర్తి చేసి సత్ఫలితాలు సాధించాలని జిల్లా పరిషత్ ఛైర్మెన్ ఆర్.లోక్‌నాథ్ రెడ్డి ఆదేశించారు. బుధవారం వనపర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ స్థాయి సంఘం సభ్యులు, జిల్లా అధికారులతో ఆయన 3వ, 4వ స్థాయి సంఘం సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిధిలో 14 ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 104 ఆరోగ్య ఉపకేంద్రాలు 2 సామాజిక కేంద్రాలు, 1ప్రసవాంతర వైద్య సేవల విభాగం 2 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 1 బస్తీదవఖనా, 1 జిల్లా ఆసుపత్రి అందుబాటులో ఉన్నట్లు, వీటి ద్వారా వివిధ రకా ల వైద్య సేవలు త్వరితగతిన రోగులకు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుత వనపర్తి మెడికల్ కళాశాలలో వైద్యుల కొరత ఉందని జడ్పీ ఛైర్మెన్ దృష్టికి తీసుకువచ్చినట్లు ఆయన సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన అన్నారు. గర్భిణీ స్త్రీలకు జిల్లాలో నార్మల్ డెలివరీల సంఖ్య పెరిగినట్లు ఆయన తెలిపారు. రైతులు బ్యాంకు రుణాలను, రైతు వేదికలను సద్వి నియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. రైతు వేదికల ద్వారా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని ఆయన అన్నారు. వ్యవసాయ అధికారులు గ్రామీణ ప్రాంతాలలో పరిశీలించి, వారికి అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని ఆయన తెలిపారు. రైతు భీమా పథకం కింద 2022-23 సంవత్సరానికి 119 మంది రైతులు మం ణించగా 106 మంది రైతులకు రూ.5లక్షల చొప్పున రూ.5కోట్ల30లక్షలు వారి నామిని ఖాతాలో జమ చేయడం జరిగిందని ఆయన సూచించారు. రైతు బంధు కింద 1,64,171 మంది రైతులకు రూ.180 కోట్ల56లక్షల13వేల 830లు వారి ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందని ఆయన వివరించారు. జిల్లా లో మత్స్య సంపద అభివృద్ధి చెందుతుందని, వనపర్తి జిల్లాకు కోల్డ్ స్టోరేజ్ సౌకర్యాల అవసరం ఉన్నం దున ఏర్పాటు చేయాలని ఛైర్మెన్ దృష్టికీ తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు. బ్యాంకు అధికారులు వ్యవ సాయ, మత్స్యశాఖలకు అందించాల్సిప రుణాలను జాప్యం లేకుండా వెంటనే అందించాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో గో జాతి పశువులు 75వేలు, గేదెలు 72వేలు, గొర్రెలు 9లక్షల 76వేలు, మేకలు 80వేలు, దేశవాళీ కోళ్లు 20వేలు,ఫారం కోళ్లు 7లక్షల 59వేలు ఉన్నట్లు ఆయన వివరించారు. సకాలం లో పశువులకు వ్యాధి నిరోధక టీకాలు అందించడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ వైస్ ఛైర్మెన్ వామన్‌గౌడ్ మాట్లాడుతూ కొత్తకోట పరిధిలో మహిళా సంఘాల సభ్యులకు బ్యాం కు రుణాలు సకాంలో అందజేయాలని ఆయన అన్నారు. అటవీశాఖ, మత్స్యశాఖ, పశుసంవర్ధక శాఖ అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలో రైతులు ఆయిల్ పామ్ తోటలను ప్రోత్సహిస్తున్నట్లు ఆయన తెలిపారు. 10, 420,98 ఎకరాలు లక్ష్యం ఉండగా 5,51,666 ఎకరాలు పూర్తి చేయడం జరిగిందని ఆయన తెలిపారు. 2వేల మంది రైతులకు కూరగాయల విత్తనాలు అందజేయడం జరిగిందని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ వెంకట్‌రెడ్డి, డీఎంహెచ్ఓ డా.రవిశంకర్, సూపరిండెంట్ రాజ్ కుమార్, జిల్లా మత్స్యశాఖ అధికారి రెహ మాన్, డీసీఓ క్రాంతి, జిల్లా ఉద్యానశాఖ అధికారి సురేష్, ఎల్‌డిఎం అమూల్ ఫవార్, జిల్లా పరిషత్ సభ్యులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి

● స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్


సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 14 ప్రభాతవార్త:** నూతన కలెక్టర్ కార్యాలయంతో పాటు, ఆవరణ, పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్‌నందలాల్ పవర్ అన్నారు. అదే విధంగా కార్యాలయానికి అవసరమైన భద్రతా ఏర్పాట్లను చేయాల్సిందిగా ఆయన అన్నారు. బుధవారం నూతన కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్‌లో నూతన కలెక్టర్ కార్యాలయం భద్రత, శానిటేషన్, ఎలక్ట్రిసిటి తదితర అంశాలపై ఏర్పాటు చేసిన కమిటీలతో రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.సీతారామారావుతో కలిసి ఆయన సమీక్షించారు. నూతన కలెక్టర్ కార్యాలయంలో భద్రత కోసం అవసరమైన సిసి కెమెరాల ఏర్పాటు, పోలీస్ భద్రత, సెక్యూరిటీ గార్డుల నియామకం విషయమై అవసరమైన ప్రణాళిక రూపొందించాలని సంబంధిత కమిటికి సూచించారు. నూతన కలెక్టరేట్‌లోని జిల్లా కార్యాలయాలకు అవసరమైన విద్యుత్ మీటర్ల ఏర్పాటు, విద్యుత్ నిర్వహణ బాధ్యతలను చూడాలని ట్రాన్స్‌కో ఎస్ఈ మూర్తిని ఆదేశించారు. అదేవిధంగా నూతన కలెక్టర్ కార్యాలయానికి అవసరమైన తాగునీటిని సరఫరా చేయాలని మిషన్ భగీరథ ఎస్ఈ వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్‌లతో కోరారు. కార్యాలయంలోని టాయిలెట్స్, పరిసరాలు ఎల్లప్పుడు శుభ్రంగా ఉండేలా ప్రణాళిక తయారు చేయాలని శానిటేషన్ కమిటిని కోరారు. గార్డెన్, మొక్కల సంరక్షణను ఎప్పటికప్పుడు చెట్లకు నీరు పోయడం వంటి వాటికి ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని అన్నారు. కార్యాలయంలోని అన్ని జిల్లా కార్యాలయాలకు ఇంటర్నెట్ సౌకర్యం, సైబర్ సెక్యూరిటీ చూడాలని డిఐఓ మూర్తిని ఆదేశించారు. కార్యాలయంలో క్యాంటిన్ ఏర్పాటుపై చర్చించారు. ట్రాన్స్‌కో ఎస్ఈ మూర్తి, మిషన్ భగీరథ ఎస్ఈ వెంకటరమణ, ఆర్అండ్‌బి ఈఈ స్వామి, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి మధుసూదన్‌గౌడ్, జిల్లా ఇన్ఫర్మేటిక్ అధికారి మూర్తి, ఇంఛార్జి ఆర్డీఓ ప్రేమ్‌రాజ్, ఏఓ శ్రీనివాసులు సమావేశానికి హాజరయ్యారు.

## వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీకి పాలకవర్గం ఖరారు

- చైర్మన్‌గా పలుస రమేష్‌గౌడ్
- వైస్ చైర్మన్‌గా తేనేటి బాలీశ్వర్‌రెడ్డి


వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన పలుస రమేష్ గౌడ్


వైస్ చైర్మన్‌గా ఎన్నికైన తేనేటి బాలీశ్వర్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 14 ప్రభాతవార్త:** వనపర్తి వ్యవసా య మార్కెటన కమిటీకి బుధవారం పాలకవర్గాన్ని ఎంపిక చేస్తూ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కార్యాలయం నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. చైర్మెన్ గా వన పర్తి పట్టణానికి చెందిన పలుస రమేష్ గౌడ్ ను ఎంపిక చేయ గా, వైస్ చైర్మెన్‌గా సోళీపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తేనేటి బాలీశ్వర్ రెడ్డిని ఎంపిక చేశారు. 12 మంది డైరెక్టర్లను ఎంపిక చేస్తూ ఆదేశాలు వెలువడ్డాయి. మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా పసుల బాలకిష్టయ్య, చీర్ల శ్రీని వాసులు, మహ్మద్ అబ్దుల్ లతీఫ్, చీపుర్ల శ్యాంసుందర్ రెడ్డి, నడిమింటి శివశంకర్,మూడావత్ శంకరమ్మ,దావాఖానా సత్య నారాయణ, సబ్బిరెడ్డి యుగంధర్‌రెడ్డి, సూగూరు యాదగిరి, గంధం పరంజ్యోతి, సంబుశ్రీనివాసులు, బండారు నందలను ఎంపిక చేశారు. నూతనంగా మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్‌గా ఎంపికైనా వారికి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగి రెడ్డి నిరంజన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. వ్యవసాయ మార్కె ట్ కమిటీని అభివృద్ధి పథంలో నడిపి వనపర్తి మార్కెట్ కమిటీ కి పేరు ప్రతిష్టలు తేవాలని ఆయన ఆకాంక్షించారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం


సీఎం కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**కల్వకుర్తి, డిసెంబర్ 14, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ స్ట్రాటజీ వార్ రూమ్‌పై తెలంగాణ పోలీసులు చేపట్టిన దాడికి నిరసనగా బుధవారం కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో యూ త్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ నియం తృత్వ ధోరణి పరాకాష్టకు చేరి హిట్లర్ కన్న హీనంగా తయారై ందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో ప్రభుత్వ వ్యతిరేక పోస్టులు పెడితే దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండి స్తున్నామన్నారు. సీజ్ చేసిన కాంగ్రెస్ కార్యాలయాన్ని వెంటనే తెరువకపోతే పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవు తామని హెచ్చరించారు. కార్యక్రంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాం త్‌రెడ్డి, తర్నికల్ గ్రామ సర్పంచ్ పాండుగౌడ్, నాయకులు చంద్రకాంత్‌రెడ్డి,అనిల్‌గౌడ్, బాలరాజు,గోపాల్, సుదర్శన్, రమేష్,సంతోష్, సైదులు, మాలిక్, శ్రీహరి, రవి, అనిల్‌కుమార్, వంశీ, శ్రీకాంత్‌రెడ్డి, రామకృష్ణ శివ తదితరులు ఉన్నారు.

**వెల్దండలో:** కాంగ్రెస్ పార్టీ స్ట్రాటజీ వార్ రూమ్‌పై తెలంగాణ పోలీసులు చేసిన దాడికి నిరసనగా బుధవారం వెల్దండ మండల కేంద్రంలోని హైదరాబాద్-శ్రీశైలం జాతీయ ప్రధాన రహదారిపై మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ స్ట్రాటజీ బృందం కాంగ్రెస్ వ్యూహకార్తగా వ్యవప రిస్తున్న సునిల్ కార్యాలయంపై సైబరబాద్ పోలీసులు దాడి చేయడం ఏ మాత్రం తగదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అప్రజా స్వామిక పాలన కొనసాగుతుందని దుయ్యబట్టారు. మండల కేంద్రంలోని ఓఇంటి వివాదంలో అరెస్ట్ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులను వెంటనే విడుదల చేయాలని వంశీకృష్ణ డిమాండ్ చేశారు.కార్యక్రమంలో కా ంగ్రెస్ పార్టీ నాయకులు శేఖర్, శ్రీనివాస్ యాదవ్, పుల్లయ్య, మధుసూదన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, విమల్‌నాయక్, జయరాంనాయక్, తదితరులు ఉన్నారు.

**పదర,డిసెంబరు14 ప్రభాతవార్త :** కాంగ్రెస్ రాజకీయ వ్యూహకర్త కొనుగోలు కార్యాలయంలో పోలీసులు సోదాలు చేయడంతో పాటు కాంగ్రెస్ సోషల్ మీడియా వారు రూమ్‌పై దాడికి నిరస నగా బుధవారం పదర మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ పార్టీ నాయ కులు దహనం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఎఆర్ యాదవ్ మాట్లాడుతూ అరెస్టు వారెంట్ లేకుండా 41 ఏసి ఆర్‌పిసి నోటీసులు ఇవ్వకుండా పూర్తిగా నిబందనలు ఉల్లం ఘించి,టిఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ సోషల్‌మీడియా వారు దాడిచేయడం చట్ట విరుద్దమనివారన్నారు. కాంగ్రెస్ ఎదు గుద లను జీర్ణించుకోలేక, రాబోయే ఎన్నికల్లో ఓడిపోతామనే భయం తో టిఆర్ఎస్ పార్టీ ప్రశ్నించే గొంతుకలను నొక్కే ప్రయ త్నం చేస్తుందని అన్నారు. త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయ మని ఆశాభావం వ్యక్తం చేశారు.టిఆర్ఎస్ ప్రభుత్వంలో అచ్చం పేట నియోజకవర్గం అభివృద్ధికి దూరంగా ఉందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం డా. వంశీకృష్ణ ఎమ్మెల్యేగా కొనసాగించి నప్పుడు చేసిన అభివృద్ధి తప్ప ఇప్పుడు చేసిందేమి లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏఆర్ యాదవ్, ఎన్ఎస్‌సిఐ మండల అధ్యక్షులు ఖాజా, నాయకులు సత్యనారి, రేణు, వెంకటయ్య, సైదాజీ, శ్రీను, మల్లయ్య, బాలకృష్ణ, పెద్దులు, లింగయ్య పాల్గొన్నారు.

## ఢిల్లీలో బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభంపై హర్షం


స్వీట్లు పంచుతున్న ఎంపీపీ గుంత మౌనిక

**కొత్తకోట,డిసెంబర్ 14 ప్రభాతవార్త:** ఢిల్లీలోని భారత రాష్ట్ర సమి తి కేంద్ర కార్యాలయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన సందర్భంగా బుధవారం కనిమెట్ట గ్రామంలో ఎంపీపీ గుంత మౌనిక స్వీట్లను, పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పలు రాష్ట్రాలపై కక్ష్యకట్టి ఈడీ, సీబీఐ కేసులు, ఐటీ దాడులు నిర్వహిస్తుందని, అట్టి సంస్థ లను కేంద్రం గుప్పిట్లో ఉంచుకొని మంత్రులను వేధిస్తున్నారు. ఇలాంటి చర్య మంచిది కాదని మాజీ ముఖ్యమంత్రులతో కలిసి కేంద్రంలో చక్రం తిప్పగలిగే సత్తా ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఉందని అన్నారు. మంత్రులపై ఐటీ దాడులు చేసిన బెదరమని, తెలంగాణ కోసం ఎలా పోరాటం చేశామో కేంద్ర ప్రభుత్వం పై అలాగే పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయ కులు మాజీ వైస్ ఎంపీపీ గుంత మల్లేష్, కోటేశ్వర్ రెడ్డి, కొండన్న, మణ్యంకొండ, బాలయ్య, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## బీడీఎస్ పూర్తి చేసి పట్టా పొందిన వైద్య విద్యార్థినిని సన్మానించిన రావుల సురేందర్‌నాథ్ రెడ్డి



**కొత్తకోట,డిసెంబర్ 14 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కానాపయల్లి గ్రామానికి చెందిన దారమోని నరసింహ కుమార్తె ప్రియాంక బీడీఎస్ లో డాక్టరేట్ పట్టా పొందారు బుధవారం మాజీ డీసీసీబీ డైరెక్టర్ రావుల సురేందర్‌నాథ్ రెడ్డి ప్రియంకను పూల మాల, శాలువాతో సత్కరించారు. పేదింటిలో పుట్టి డాక్టరేట్ పట్టా పొందడం గ్రామానికే గర్వకారణమని అన్నారు. సన్మానించిన వారిలో రావుల మురళీగోపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణయ్య, లక్ష్మీనారాయణ,వెంకటకుమార్, గాంధీ,రవి,నారాయణ, చంద్ర శేఖర్, పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలి


వినతిపత్రం అందజేస్తున్న మున్సిపల్ కార్మికులు

**కొత్తకోట,డిసెంబర్ 14 ప్రభాతవార్త:** మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని బుధవారం కార్మికులు కమిషనర్ వెంకటేశ్వ ర్లుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు నిక్సన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ఇస్తున్న మాది రిగా నెలకు రూ.21వేలు ఇవ్వాలని కార్మికులకు సంవత్సరానికి మూడు జతల యూనిఫాం, పరిపడా చెప్పులు, సబ్బులు, నూనె ఇవ్వాలని అన్నారు. ఆదివారం పండుగ రోజుల్లో సెలవులు అమలు చేయాలని పారిశుద్ధ్య కార్మికులందరికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించాలని అన్నారు. మున్సిపల్ కార్మికులు మరణిస్తే దహన సంస్కారాల కోసం రూ.30వేలు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం అమలు చేయాలని అన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో వెంకటయ్య, శివ,సతీష్, రాజు,ఎర్రన్న, కొండన్న, డేవిడ్, పద్మలక్ష్మి, సుశీల, తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొత్తకోటలో అయ్యప్ప స్వామి మహాపడి పూజ

**కొత్తకోట,డిసెంబర్ 14 ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీభూతనాథ అయ్యప్ప అన్నప్రసాద కేంద్రం నందు గురువారం మహాపడి పూజ నిర్వహిస్తున్నట్లు అయ్యప్ప సేవా సమితి కొత్తకోట, మదనాపురం అయ్యప్ప స్వాములు తెలిపారు. ఉదయం 4.30గంటలకు మహా గణపతి హోమం, 8గంటలకు అంబ భవానీ దేవాలయంలో కలశ పూజ, అనంతరం శోభయాత్ర, పంచలోహంతో పంచామృ తాభిషే కం, అన్నప్రసాద వితరణ, సాయంత్రం 6గంటలకు అయ్యప్ప ఉపసకులుతో గోపాల గురుస్వామి ఆధ్వర్యంలో మహాపడి పూజ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అశోక్ రెడ్డి గురుస్వామి కొత్తకోట, కొత్తకోట అయ్యప్ప భక్త బృందంచే భజనలు, కీర్తనలు ఉంటాయన్నారు. ఇట్టి మహాపడి పూజకు పట్టణంలోని ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## పలు వివాహ వేడుకలకు, శుభకార్యాలకు హాజరైన ఎమ్మెల్యే సతీమణి

**కెటిదొడ్డి,డిసెంబరు14 ప్రభాతవార్త:** కర్ణాటక రాష్ట్రంలో రాయ చూర్ జిల్లాలోని శక్తినగర్, గద్వాల నియోజకవర్గంలోని పలు వివాహ వేడుకలలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సతీమణి జ్యోతి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. హాజరైన వారిలో ఉమ్మడిజిల్లాకెటిఆర్‌యువసేన ప్రధాన కార్యదర్శి కృష్ణ మోహన్‌రెడ్డి,నూతన వధూవరులకు పెళ్లికానుకను అందజేశారు. కార్య క్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,యూత్ సభ్యులు పాల్గొన్నారు.